క్లుప్తంగా

ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు


ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి/దెందులూరు: దెందులూరు నియోజకవర్గ ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పెదవేగి మండలం కొండలరావుపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కొత్త ఆశలకు, కలలకు, కృషికి నాంది పలికే శుభ దినం ఉగాది అని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, అద్భుత విజయాలను సాధించాలని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఆకాంక్షించారు.

ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు కలగాలి


కోటగిరి శ్రీధర్, ఏలూరు ఎంపీ

దెందులూరు: రైతులు, యువత, మహిళలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఉగాది క్రోధి నామ సంవత్సరంలో నూతన అభివృద్ధి జరగాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. సోమవారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కలిగి ఆనందంగా జీవించాలని దేవుడిని కోరుతున్నానన్నారు. ఈ నూతన సంవత్సరంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని, రాష్ట్రంలో మరింత అభివృద్ధి, సంక్షేమం అమలవుతుందని ఎంపీ అన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ అన్నారు. సోమవారం గణపవరం మండలం జల్లికొమ్మర గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎండీ జనరల్ వైద్యులు సుధాకర్, లాలూ నాయక్, కంటి వైద్య నిపుణుడు ఐ.శ్రీనివాస్, పి.సంతోష్‌లు 320 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. షుగర్, రక్త పరీక్షలు, చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యుడు బుద్దాల వెంకటేశ్వరరావు, సీహెచ్ఓ జాలాది విల్సన్ పాల్గొన్నారు.

అట్టహాసంగా ఉగాది సంబరాలు

గణపవరం: తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం ఉగాది పండుగ అని, ఉగాది పర్వదినం ప్రతి కుటుంబంలోనూ కొత్త వసంతం తీసుకురావాలని గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.నిర్మల కుమారి అన్నారు. సోమవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఐక్యుఏసీ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉగాది పచ్చడి చేసి అందరికీ పంచారు. ఉగాది విశిష్టతను అధ్యాపకులు వివరించారు. తెలుగు పంచాంగ శ్రవణం చేశారు. అధ్యాపకులు పి.మధురాజు, చైతన్య, స్వాతి, నగేష్, స్వరూపరాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌గౌడ్‌కు అభినందన


అశోక్‌గౌడ్‌ను సత్కరిస్తున్న బైగాని రంగారావు, న్యాయవాదులు

పెదవేగి : సంక్షేమ పాలన అందించే వైఎస్సార్ సీపీ వైపు రాష్ట్ర బీసీ నాయకుడు చలుమోలు అశోక్‌గౌడ్ అడుగు వేయడంపై ఆ పార్టీ దెందులూరు నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది బైగాని రంగారావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అశోక్‌గౌడ్‌ను కలిసిన రంగారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. 2024లో వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో గెలుపొందేలా తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం దుశ్శాలువాతో అశోక్‌గౌడ్‌ను సత్కరించి, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు రాట్నాలమ్మ సన్నిధిలో పంచాంగ శ్రవణం

పెదవేగి : తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 8 గంటలకు రాట్నాలమ్మ అమ్మవారి సన్నిధిలో పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ సతీష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉగాది సందర్భంగా దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, కొఠారు రామచంద్ర రావు ఉదయం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొంటారని తెలిపారు. భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని ఈఓ కోరారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

ఎమ్మెల్యే వాసుబాబు


ఉంగుటూరు : కాకర్లమూడిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాను గుర్తుపై ఓట్లేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రజలను కోరారు. సోమవారం ఆయన కాకర్లమూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తోన్న జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. అవినీతికి తావులేకుండా పాలనలో భాగస్వామిన పనిచేసిన తననూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వాసుబాబు వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ మరడ రమావతి, పార్టీ నాయకులు కూన రాజు, వీఏపురం వర్రింకల బుజ్జి, పుప్పాల గోపి, బళ్ల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

గణపవరం: రాష్ట్రంలో ఎన్నడూ చూడని సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని, మరోసారి ప్రజారంజక పాలనను తెచ్చుకోవాల్సిన బాధ్యత మనదేనని వైఎస్సార్ సీపీ గణపవరం మండలం బాధ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు పుప్పాల చినబాబు అన్నారు. సోమవారం గణపవరంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లపాటు అవినీతి మచ్చలేకుండా, పారదర్శకంగా పరిపాలన చేసిన ఎమ్మెల్యే వాసుబాబును మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సంక్షేమ సారధి వైఎస్‌జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి వ్యాపారులను ఓట్లు అభ్యర్థించారు. గణపవరం తోట ఏరియా, ఎస్సీపేట ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందాయా లేదా అని ఆరా తీశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఓడించే దమ్ములేకే అన్ని పార్టీలూ కలిసి దుష్టకూటమి కట్టాయని, ఆకూటమికి గుణపాఠం చెప్పాలని నాయకులు కోరారు.


ఉంగుటూరు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వాసుబాబు


గణపవరం : ప్రచారం చేస్తున్న చినబాబు, పార్టీ నాయకులు

పార్టీ సిద్ధాంతాలు, ఎన్నికల హామీలను వివరించారు. ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరితే తప్పకుండా ఫ్యాన్‌గుర్తుపై ఓట్లేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, సర్పంచ్ మూర అలంకారం, ఎంపీటీసీ సభ్యులు బత్తి సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీ సలాది రత్నకుమారి, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్, పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, తెనాలి సునీల్, నన్నేటి మోహన్, అడపా త్రినాథ్, శెట్టి రాజా, మూర భాస్కరరావు, షాజహాన్, ఉండి అం

నేడు గంగానమ్మకు జలాభిషేకం

దెందులూరు: దెందులూరు మండల రామదండు ఆధ్వర్యంలో మంగళవారం క్రోధి నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని గంగానమ్మకు 216 కలశాలతో ఊరేగింపు నిర్వహించి జలాభిషేకం చేస్తామని రామదండు కమిటీ తెలిపింది. ఉదయం 9 గంటలకు విష్ణు ఆలయం నుండి కలశాలతో ఊరేగింపు ప్రారంభమై గ్రామంలోని 9 మంది గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం 216 కలశాలతో జలాభిషేకం, పూజలు నిర్వహిస్తామన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్ల పరిశీలన

ఉంగుటూరు: ఎన్నికల సామగ్రి పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సోమవారం నారాయణపురంలో హైస్కూలు గ్రౌండులో పరిశీలించారు. 214 పోలింగ్ కేంద్రాలకు 214 టేబుళ్లు, 25 రూట్ల ద్వారా సామగ్రి చేరవేసేందుకు 25 సెక్టార్లు ఏర్పాటుచేశామని ఆర్డీఓ ఖాజావలి తెలిపారు. 8 నుంచి 10 పోలింగ్ కేంద్రాలకు సామగ్రి బస్సులు ద్వారా చేర్చేలా చేశామన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ వెంకట శివయ్య, సీఐ సుభాష్, ఎస్సై మణికుమార్, వీఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

ధాన్యం ప్రభుత్వమే కొంటుంది

ఆర్డీఓ ఖాజావలి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ ఖాజావలి

ఉంగుటూరు: రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆర్డీఓ ఖాజావలి అన్నారు. ఉంగుటూరు ఆర్బీకే-1లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఏలూరు డివిజనల్‌లో 57,900 ఎకరాల్లో వరి సాగవగా 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంతుందని అంచనా వేశామని, 179 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం ఎక్కువగా పండే ఉంగుటూరు మండలంలో 24కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. ఉంగు టూరు, దెందులూరు, భీమడోలు, పెదపాడు ఏలూరు మండలాల్లో వరికోతలు ప్రారంభమైనట్టు చెప్పారు. రైతులు వద్ద ధాన్యం మిల్లుకు చేరేవరకు ఆర్బీకే సిబ్బంది బాధ్యత వహించాలని, లారీలు కొరత లేకుండా చూడాలని అన్నారు. సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జి.బానుశ్రీ, తహసీల్దార్ వెంకట శివయ్య పాల్గొన్నారు. అనంతరం ధాన్యం రాపులను పరిశీలించి రైతులతో ఆర్డీఓ మాట్లాడారు.

గ్రామ వలంటీర్ల రాజీనామా


వట్లూరులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని కలిసిన శ్రీపర్రు గ్రామ వలంటీర్లు


పంచాయతీ కార్యదర్శికి రాజీనామాలు అందిస్తున్న బొమ్మిడి వలంటీర్లు

పెదపాడు: ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికే అందిస్తూ సంక్షేమ వారధులుగా పేరుగాంచిన వలంటీర్లు చంద్రబాబు తీరుకు నిరసనగా రాజీనామాలు చేస్తున్నారు. ఇటీవల చంద్రబాబు వలంటీర్ల ద్వారా సేవలు అందించవద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో మనస్తాపానికి గురైన వలంటీర్లు రాజీనామాలకు సిద్ధపడుతున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఏలూరు రూరల్ మండలంలోని శ్రీ పర్రు గ్రామానికి చెందిన 12మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఏలూరు రూరల్ మండల నాయకుడు మండల కొండలరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరిని సోమవారం రాత్రి వట్లూరులో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

పెదవేగి : పెదవేగి మండలం కొండలరావుపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆదేశించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణం సమస్యలు పరిష్కరిస్తున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొమ్మిడిలో వలంటీర్ల రాజీనామా

ఉంగుటూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా రాజీనామా చేస్తునట్టు బొమ్మిడి గ్రామ వలంటీర్లు పేర్కొన్నారు. 15 మంది తమ రాజీనామా లేఖలను గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. వీరిని వైఎస్సార్ సీపీ నాయకులు అభినందించారు.

చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దు

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- వట్లూరులో ఇంటింటి ప్రచారం


పెదపాడు: వట్లూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: చంద్రబాబు ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రజలకు సూచించారు. పెదపాడు మండలంలోని వట్లూరులో నేను సిద్ధం మాఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు, జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి . ఆళ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో అబ్బయ్యచౌదరి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు మాట్లాడుతూ పేదలకోసం ముఖ్యమంత్రి నవరత్న పథకాలను ప్రవేశపెట్టి సుమారు రూ. 3లక్షల కోట్లు నగదును అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా జమ చేశారని గుర్తు చేశారు. గ్రామాల్లో ముఖ్యమంత్రి జగన్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలంతా చూస్తున్నారని వారు చంద్రబాబు, ఎల్లో మీడియా ప్రచారాలను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మరలా జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు రకత్తుల రవికుమార్, సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, స్థానిక నాయకులు నిట్టా గంగరాజు, గుజ్జుల నవీన్, బత్తుల ఏసురాజు, ఉప సర్పంచ్ చింతా మధుసూదనరావు, డీపీసుబ్బారావు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

పెదపాడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుపై ఓటేయాలని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. పెదపాడు మండలంలోని కొత్తముప్పర్రులో నేను సిద్ధం మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు. నాయకులు కోట గోవర్ధన్, ఆంద్రీను, కర్రె అనీల్ కుమార్, మాజీ సర్పంచ్ శ్యామలరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా మేమంతా సిద్ధం


దెందులూరు: సీతంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నిట్టా గంగరాజు తదితరులు


దెందులూరు: గాలాయగూడెంలో ప్రచారం చేస్తున్న కామిరెడ్డి నాని, సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు

దెందులూరు: మండలంలోని సీతంపేటలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) ఆధ్వర్యం వహించారు. వైఎస్సార్ సీపీ మండల నాయకులు నిట్టా గంగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు మీద ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ పులవర్తి వరమణి, పార్టీ నాయకులు ఉదయభాస్కర్, రాజేష్, రాజు, వర్రె సత్తిబాబు పాల్గొన్నారు.

- కొత్తపల్లిలో గోపన్నపాలెం సర్పంచ్ కోటే మల్లేశ్వరి కుమార్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్ ఆధ్వర్యంలో మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు కొండేటి గంగాధరబాబు, తోట పద్మారావు, మాగంటి కృష్ణమోహన్, మోర్ల సుబ్బారావు, వీరంకి సత్యనారాయణ, కామా కుమార్‌బాబు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం

గాలాయగూడెంలో సోమవారం మేమంతా సిద్ధంలో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, నాయకులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముసునూరు వెంకటేశ్వరరావు, బోయపాటి గణేష్, వార్డు మెంబర్లు శ్రీధర్, రాజేష్, నాయకులు సొంగా వెంకటేశ్వరరావు, పెద్దిశెట్టి బసవయ్య, మరీదు రాజా, రమణ ఉన్నారు.

బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

భీమడోలు: గుండుగొలనులో అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు సోమవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. నిరాశ్రయులైన నారాయణపురపు రమణమ్మ, దుర్గారావు, లక్ష్మీ భవాని, కృపలను పరామర్శించి, 50 కేజీల బియ్యం, వంట పాత్రలు, నిత్యావసరాలు, దుప్పట్లు అందించామని మానవత జిల్లా కోఆర్డినేటర్ రామిశెట్టి గంగాధరరావు తెలిపారు. భీమడోలు సాయిరామ్ క్లాత్ షోరూమ్ అధినేత పున్నం గోపి దుస్తులు, మానవత మండల అధ్యక్షుడు వట్టి సుగుణాకర్ రూ.2 వేలు చొప్పున నగదు అందజేశారు. సంస్థ మండల చైర్మన్ గుల్ల సూకరాజు, పూర్వపు అధ్యక్షుడు బర్ల రమణమూర్తి, రీజియనల్ కో చైర్మన్ పసుపులేటి సాంబశివరావు, సభ్యులు పాల్గొన్నారు.

మోటార్ సైకిలిస్ట్ దుర్మరణం



భీమడోలు: జాతీయ రహదారి కురెళ్లగూడెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మోటార్ సైకిలిస్ట్ మల్ల దుర్గాసాయి (25) దుర్మరణం చెందాడు. ఏలూరు తూర్పువీధికి చెందిన మల్ల దుర్గాసాయి అనే యువకుడు మోటార్ బైక్‌పై ఏలూరు నుంచి తాడేపల్లిగూడెంకు వెళ్లాడు. అక్కడ దర్శనం ముగించుకుని తిరిగి వస్తుండగా కురెళ్లగూడెం వద్దకు వచ్చే సరికి ఓ మినీ కంటైనర్ లారీ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న దుర్గాసాయి తలకు తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావం జరిగి అక్కడిక్కడే మృతి చెందాడు. దుర్గాసాయి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వై.సుధాకర్ తెలిపారు.

నేటి నుంచి చల్లాలమ్మ ఉత్సవాలు

ఉంగుటూరు : ఉంగుటూరు గ్రామ దేవత, ప్రజల ఇలవేల్పు చల్లాలమ్మ ఉత్సవాలు నేటి నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ కలగర శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. కార్యక్రమాల్లో భక్తులంతా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీనివాసరావు కోరారు.

మండల పరిషత్ సమావేశం

ఉంగుటూరు: ఉంగుటూరు మండల పరిషత్ అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తీర్మానాలపై చర్చలేకండానే ముగించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీడీఓ శర్మ, ఎంపీటీసీ సభ్యులు విజయ నిర్మల, తప్పెట్ల వరలక్ష్మి, బండారు నాగరాజు, అరవెల్లి మహలక్ష్మి, సురే వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

భీమడోలు: విద్యార్థిని మంతిరెడ్డి తేజస్వినికి వైద్య ఖర్చుల నిమిత్తం ఏలూరు శ్రీసాయిహెల్పింగ్ హ్యాండ్, టీచర్లు రూ.10 వేలు సాయం అందించారు. పూళ్లకు చెందిన తేజస్విని ఏలూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా ఒక్కసారి బ్రెయిన్, హార్ట్‌లో బ్లడ్ ఇన్‌ఫెక్షన్ సమస్యతో తీవ్ర అనారోగ్యం పాలైయింది. దీంతో ఇంటర్ ద్వితీయ పరీక్షలు కూడా రాయలేదు. తల్లిదండ్రులు ఆమెకు చెన్నయ్‌లో వైద్యం చేయిస్తున్నారు. పూళ్ల హైస్కూల్ టీచర్, శ్రీసాయి హెల్పింగ్ హ్యాండ్ నిర్వాహకులు జి.మోహన్ సహకారంతో టీచర్లు ఈ.శ్రీనివాసరావు, కె.పద్మజారాణి, డీకేఎస్ఎస్ ప్రకాశరావు, జి.శ్రీనివాస్‌లు రూ. 10 వేలు సాయం తేజస్విని తండ్రి తులసీరావుకు ఫోన్‌పే చేశామని టీచర్ మోహన్ తెలిపారు. పేదరికంలో ఉన్న తులసీరావు కుటుంబాన్ని ఆదుకునేందుకు తాతలు ముందుకు రావాలని వారు కోరారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి


నడిపల్లి గ్రామీణ చిత్రపటాన్ని వేసి గ్రామ నాయకులకు, రైతులకు వివరిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

పెదవేగి : సాగులో రైతులకు ఎదురైయ్యే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి వ్యవసాయ విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని ఏరువాక కేంద్రం సమన్వయ డాక్టర్ కె ఫణికుమార్ అన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎస్ఎస్ వ్యవసాయ కళాశాల, మార్కాపురం నుంచి నాలుగవ సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులను గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా ఏలూరులో స్థాపించిన ఏరువాక కేంద్రం పరిశీలనకు వెళ్లారు. అందులో నలుగురు పెదవేగి మండలం నడిపల్లి గ్రామంలో క్షేత్ర పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా వారు నడిపల్లిలో గ్రామీణ విశ్లేషణాత్మక తులనం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామీణ చిత్రపటాన్ని గీసి గ్రామంలోని వివిధ వనరులను వివరించారు.ఏరువాక కేంద్రం సమన్వయ కర్త డా. కె. ఫణికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతుల సమస్యలను తెలుసుకుని వారికి తగిన సూచనలను ఇవ్వాలని తెలిపారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎన్. నాగేంద్ర బాబు, ఆర్బీకే సిబ్బంది లహరి, రైతులు పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం అవ్వడం తథ్యం


మాదేపల్లిలో సమావేశం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

ఏలూరు రూరల్ : జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పీవీ రావు అన్నారు. సోమవారం ఏలూరు రూర ల్ మండలం మాదేపల్లిలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహానేత అభిమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తు గ్యారంటీ పేరుతో మరోసారి చంద్రబాబు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. 2014 ఎన్నికల్లో విజన్ పేరుతో గెలిచిన చంద్రబాబు రైతులు, డ్వాక్రా సంఘాలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేశారని గుర్తుచేశారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని వివరించారు. సుమారు 125 సార్లు బటన్ నొక్కి పథకాలు ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారని చెప్పారు. వైఎస్సార్ సీపీ పాలనలో రైతులు, డ్వాక్రా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు కుల, మత, వర్గ బేధాలు లేకుండా సంక్షేమ పథకాలు పొందుతున్నారని, వారంతా రాబో యే ఎన్నికల్లో జగన్‌నే గెలిపిస్తారని చెప్పారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో గ్రామా ల్లో సచివాలయాలు, వైఎస్సార్ క్లినిక్ భవనం, పాల కేంద్రం, నాడు నేడు నిధులతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామాలు అభివృద్ధి బాట పట్టించామన్నారు. అర్హులందరికీ పథకాలు అందించారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మరోసారి అబ్బయ్యచౌదరిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సర్పంచ్ కొరపాటి శ్రీరామ్‌ప్రభుదేవ్, బొల్లిముంత రాము, నరహరిశెట్టి రాధాకృష్ణ, గ్రామధ్యక్షుడు పల్నాటి చైతన్య, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ గుర్రం శివ పాల్గొన్నారు.